జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




ప్రజాజ్యోతి మహబూబ్‌నగర్ శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు:8

## మొదటి విడత ఎన్నికలలో 86.77శాతం

# పోలింగ్ నమోదు



**గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మండలాల్లో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 86.77 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.నాలుగు మండలాల్లోని 14 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 92 గ్రామ పంచాయతీలలో ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతాన్ని పరిశీలించినట్లు చెప్పారు.ధరూర్ మండలంలో ఉదయం 9:00 గంటలకు 25.28 శాతం,11:00 గంటలకు 56.74 శాతం,మధ్యాహ్నం ఒంటి గంటకు మొత్తం 85.89 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు.గద్వాల మండలంలో నిర్దేశిత సమయం ప్రకారం వరసగా 20.06,47.93,88.71 శాతం నమోదు కాగా,గట్టు మండలంలో 19.66, 51.61,84.36 శాతం,కేటీ దొడ్డి మండలంలో 24.97,65.88,87.99 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 57,476 మంది మహిళలు,56,786 మంది పురుషులు,ఇతరులు ఒకరు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## సమస్యాత్మక కేంద్రాల్లో స్వయంగా

# ఎస్పీ పర్యటన



4 లో

## ప్రశాంతంగా మొదటి విడత

# పోలింగ్

**-జిల్లావ్యాప్తంగా 83.04 శాతం పోలింగ్ నమోదు**

**-పోలింగ్ కేంద్రాలపై విస్తృత పర్యవేక్షణ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం జిల్లావ్యాప్తంగా 83.04 శాతం పోలింగ్ నమోదు కాగా, పూర్తి ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి స్వయంగా పర్యవేక్షణ చేపట్టారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే కలెక్టర్ నవాబ్ పేట మండలంలోని కారుకొండ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, నవాబ్‌పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జమిస్తాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అప్పయ్యపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చేసిన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, మైక్రో ఆబ్జర్వర్లను నియమించి పరిస్థితులను నిశితంగా గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గండీడ్, నవాబ్ పేట, మహమ్మదాబాద్, రాజాపూర్, మహబూబ్ నగర్ రూరల్ మండలాల్లో మొత్తం 1,55,544 ఓట్లలో 1,29,165 ఓట్లు పోలయ్యాయి.

మండలాల వారీగా పోలింగ్ శాతం :

మహబూబ్ నగర్ రూరల్ం 86.70



గండీడ్ం 77.38

నవాబ్ పేటం 87.05%

రాజాపూర్ం 89.96%

మహమ్మదాబాద్ం 75.06%

పోలింగ్ పూర్తయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమై ముందుగా వార్డు సభ్యుల లెక్కింపు, అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రశాంతంగా ముగిసిన

# ఎన్నికలు

**– జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 86.32**

**–నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగాకొనసాగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెలకపల్లి ఆరు మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.

**జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 86.32,**

ఆరు మండలాల్లో మొత్తం 1,81,543, ఓట్లలో పోలైన ఓట్లు1,56,710, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 82.73 శాతం నమోదు అయింది. కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెలకపల్లి ఆరు మండలాల్లో మండలాల్లో కలిపి మొత్తం 1,81,543, ఓట్లలో 1,56,710, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 82.73 శాతం పోలింగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..కల్వకుర్తి, మండలంలో మొత్తం ఓటర్లు 29,857, మంది ఉండగా, 26,280, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మిగతా2లో..

# గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన ప్రాథమిక అవసరాలు



**-గ్రామంలో ఆరోగ్య కేంద్రాలు వైద్య శిబిరాలు**
**-యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణ**
**-పర్యావరణ రక్షణ చెట్లు నాటకం నీటి నిల్వ రక్షణ**
**-పంట బీమా ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యం**
**- గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతుల శారద భర్త పోతుల వెంకటేశ్వర్లు**

**కొల్లాపూర్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామ ప్రజలు బలపరిచిన అభ్యర్థి పోతుల శారద రెండు పార్టీలు బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతుల శారద ప్రచార భాగంలో గ్రామంలో వీరి వీధి ప్రచారంలో తిరిగి పెద్దమ్మ గుడి సెంటర్ దగ్గర మీటింగ్ సమావేశంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జి ఏలేని సుధాకర్ రావు పాల్గొని తన ప్రసంగాన్ని వివరించారు. మల్లేశ్వరం గ్రామానికి ఐకాన్ కేబుల్ బ్రిడ్జి తీసుకోవచ్చునది భారతీయ జనతా పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి నాయకత్వంలో మల్లేశ్వరం గ్రామానికి కేబుల్ ఐకాన్ బ్రిడ్జి వచ్చిందని మాట్లాడారు. అదేవిధంగా మీ గ్రామంలో రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నారు అంటే అది భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ది. కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఐకాన్ కేబుల్ బ్రిడ్జిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెచ్చిందని గ్రామాలలో ఎలక్షన్ ప్రచారాలలో గొప్పలు చెప్పుకుంటున్న నాయకులకు. నేను ఒకటే చెబుతున్న సభా వేదిక పై నుండి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నందున ఢిల్లీకి పలుసార్లు నేను పరిగెత్తి కొల్లాపూర్ ప్రాంతానికి ఐకాన్ కేబుల్ బిజీ కావాలని కొట్లాడి తీసుకు వచ్చినది భారతీయ జనతా పార్టీ ఆ ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని మాట్లాడారు. మీ గ్రామం ఇంకా అభివృద్ధి కావాలి అని అంటే బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ రెండు కలిసి బలపరిచిన అభ్యర్థి పోతుల శారదను గెలిపించి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని మాట్లాడారు. మీ గ్రామ శివారులో ఏటిగట్టు సమీపంలో ఉన్న భూములు కోట్ల రూపాయలు చొప్పున విలువలు చేసినది అంటే భారతీయ జనతా పార్టీ పుణ్యం ఒకటి మీరు గుర్తుపెట్టుకోవాలి ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పినా చివరికి భారతీయ జనతా పార్టీ మళ్లీ మిమ్మల్ని ఆదుకుంటుందని మాట్లాడారు. మీరు ఎవరికీ భయపడొద్దు ఆగం కావొద్దు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మిమ్ములను భయాందోళనకు గురిచేస్తారు మీరు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు ఇది ఇస్తాము అది ఇస్తాము అని ఒట్టి మాటలు చెప్తారు తప్ప గెలిచే తర్వాత మీకు చేసేది ఏమీ లేదు.ప్రియమైన గ్రామస్తులకు

మన గ్రామం సమగ్ర అభివృద్ధి కోసం క్రింది ప్రాథమిక అవసరాలు అత్యంత ముఖ్యం

స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలి గ్రామంలో బోర్‌వెల్‌లు నీటి ట్యాంకులు ఫిల్టర్లు ఏర్పాటు చేయడం.మంచి రహదారులు %�a% రవాణా సౌకర్యం.పాఠశాలల్లో నాణ్యమైన విద్య వయోజన విద్యా కేంద్రాలు డిజిటల్ లర్నింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయడంయువతకు ఉద్యోగా7/ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ పరిశుభ్రత పారిశుద్ధ్య సదుపాయాలు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి చెత్త నిర్వహణ, డ్రైనేజ్ (ఇంకుడు గుంతలు) వ్యవస్థ సక్రమంగా చేయాలి.గ్రామంలో ఆరోగ్య కేంద్రాలు %a% వైద్య శిబిరాలు

రైతులకు ఆధునిక వ్యవసాయ శిక్షణ %a% నీటి పారుదల(జిల్దరదిప్ప చెరువుకు నీళ్లు తీసుకురావడం 24 గంటల విద్యుత్ ప్రతి ఇంటికి (%దీఎ రాశీశ్రీఖతీ ఖఅఈ) a% ఇంటర్నెట్ సౌకర్యం గ్రామంలో ఐక్యత ప్రజల భాగస్వామ్యం గ్రామ సభలు అభివృద్ధి కమిటీలు

పర్యావరణ రక్షణ చెట్ల నాటకం %a% నీటి నిల్వల సంరక్షణరైతుల సాగు భూములపై హక్కులు

రైతులకు భూమిపై పూర్తి హక్కులు

పట్టు పుస్తకాలు భూమి రికార్డులు సక్రమంగా

భూ వివాదాల వేగవంతమైన పరిష్కారం

పంట భీమా %a% ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యం

గ్రామ లైబ్రరీ %a% లైబ్రరీ వినియోగం.గ్రామ లైబ్రరీలో పుస్తకాల అందుబాటు

విద్యార్థులు యువత రైతుల కోసం ప్రత్యేక పుస్తకాలు

పరీక్షల కోసం స్టడీ మెటీరియల్ న్యూస్ పేపర్లు మ్యాగజైన్స్

లైబ్రరీని ప్రతి గ్రామస్థుడు ఉపయోగించి జ్ఞానం పెంపు.

## ఓట్ల లెక్కింపు పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**నిష్పాక్షికంగా కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ**
**నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తాడూర్మండలంలోని గుంత కోడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగాకొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి, అభ్యర్థుల వారీగా నమోదైన ఓట్లను ఎన్నికల సిబ్బంది వేరు చేస్తూ లెక్కిస్తున్న ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థుల సమక్షంలోని ఓట్ల లెక్కింపు పోలైన ఓట్లకు అభ్యర్థులకు చూయించి బాక్స్ లో వేసే అంశాన్ని కలెక్టర్ క్షుణంగా పరిశీలించారు.ఎన్నికైన వార్డు సభ్యుల్లో ఒకరిని మిగతా వార్డు సభ్యుల మద్దతుతో ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను సజావుగా చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు సూచించారు



# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

88.02 శాతం నమోదు అయింది.ఊర్కొండ, మండలంలో మొత్తం ఓటర్లు 16,440, మంది ఉండగా, 14,751, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.73, శాతం నమోదు అయింది.వెల్దండ, మండలంలో మొత్తం ఓటర్లు 32,702, మంది ఉండగా, 23,919, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.43, శాతం నమోదు అయింది.వంగూరు, మండలంలో మొత్తం ఓటర్లు 31,284 ,మంది ఉండగా, 26,857, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.85, శాతం నమోదు అయింది.

తాడూరు, మండలంలో మొత్తం ఓటర్లు 29,639, మంది ఉండగా, 25,947, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.54, శాతం నమోదు అయింది.తెలకపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 41,621 మంది ఉండగా, 33,956, మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.58, శాతం నమోదు అయింది.జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయం ముగిసినా కొన్నిచోట్ల ఓటర్లు లైన్లో ఉండగా గేట్లు వేసి మధ్యాహ్నం ఒంటి గంటలోపు క్యూలైన్?లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు

పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా జిల్లా యంత్రాంగం పట్టిష్టమైన చర్యలు చేపట్టినట్టు, ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఇప్పలపల్లిలో కాంగ్రెస్‌కు చారిత్రాత్మక విజయం

**- సర్పంచ్‌తో పాటు 10కి 10 వార్డులు కైవసం**
**- 400 ఓట్ల భారీ మెజార్టీ**
**- గ్రామం మొత్తం కాంగ్రెస్ జెండాలతో సందడి**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి )**

ఇప్పలపల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి 400 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకోగా, గ్రామంలోని మొత్తం 10 వార్డుల అనంతర లెక్కింపులో పదింటికీ కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించడం గ్రామ వ్యాప్తంగా ఉత్సాహాన్ని నింపింది.

ఉదయం నుంచే ఉత్సాహభరితంగా సాగిన పోలింగ్ అనంతరం సాయంత్రం లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి నిరంతర ఆధిక్యాన్ని కొనసాగిస్తూ చివరకు విజేతగా నిలిచారు. సర్పంచ్ అభ్యర్థి ఘన విజయం, వార్డ్ సభ్యుల సమగ్ర విజయం కలిసి గ్రామంలో పండుగలా సందడి నెలకొల్పాయి.

విజయోత్సాహంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఇకపై గ్రామాభివృద్ధి, శుభ్రత, తాగునీరు, రహదారుల విస్తరణ వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తూ పనిచేస్తామని కొత్త సర్పంచ్ మంగి ఆశ ప్రజలకు హామీ ఇచ్చారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న అంకురోన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి

**-గ్రామ ప్రజలు ఆదరిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా**
**- సర్పంచ్ అభ్యర్థి కొర్ర పద్మ, రవి**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అంకురోన్ పల్లి గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి కొర్ర పద్మ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గుర్తు అయిన కత్తెర గుర్తుకు ఓట్లు వేయాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఒక్కసారి అవకాశమిస్తే గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని ఆమె భరోసా కల్పించారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా నిస్వార్థకంగా సేవ అందిస్తానని కొర్ర పద్మా రవి స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన పద్మ దూసుకొని వెళ్తున్నట్టు గ్రామ ప్రజలు వివరించారు. ప్రచారంలో ఆమె వెంట గ్రామ ప్రజలు మహిళలు తదితరులు ఉన్నారు



# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి

**అడ్డాకుల డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి )**

బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అడ్డాకుల సర్పంచ్ అభ్యర్థి తిరుపతిరెడ్డితో 12 వార్డులలో నిలబడిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అడ్డాకుల మండల కేంద్రంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వంలో సాగునీరు, మంచినీటి కొరత తీర్చి శాశ్వత పరిష్కారం అందించామని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజల మనిషిగా, గ్రామానికి భవిష్యత్తు ప్రణాళికలు వేయగలిగి అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన కలిగిన వ్యక్తిగా, అందరిని కలుపుకొని పోయామని గుర్తు చేశారు. మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యం ఉండేలా పాటుపడుతూ, గ్రామస్తులతో కలిసికట్టుగా పనిచేసేలా ప్రోత్సహిస్తూ, సంక్షేమం, అభివృద్ధి, స్థానిక సమస్యలపై అవగాహన వ్యక్తిగా పేరుపొందిన సర్పంచ్ అభ్యర్థి బొక్కల పల్లి తిరుపతి రెడ్డిని సర్పంచ్ గా ఆశీర్వదించి
బ్యాలెట్ నమూనా పేపర్ లో క్రమసంఖ్య 5 వ నెంబర్ (లేడీస్ పర్సు) హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి, వేయించి, 12 వార్డులలో వార్డు మెంబర్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులకు ఓటు వేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగన్న గౌడ్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆశన్న, దానియేలు, లక్ష్మయ్య, వార్డు మెంబర్ అభ్యర్థి, అడ్డాకుల మండల బారాస మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్, యువ నాయకులు ఏలుసరి బాలరాజు, మహేష్ యాదవ్ బాబు, వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**అడ్డాకుల. డిసెంబర్ 11( ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు తిమ్మాపురం రాఘవేందర్, కుమ్మరి శ్రీనివాసులు, జంగ%శీ% శ్రీను, బలిజవినోద్ గురువారం బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు రమేష్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు, ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ తోకల శ్రీనివాసరెడ్డి, కదా కందూరు మాజీ సర్పంచ్ విప్పల శ్రీకాంత్, రమేష్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీనాగరాజు, బోయ లక్ష్మయ్య, విలేజ్ ప్రెసిడెంట్ కదిరే శ్రీనివాసులు, చంద్రమౌళి, కదిరి తిరుపతయ్య, నాగయ్య, మల్లేష్, ఓంకార్, పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాద్‌లో కాంగ్రెస్ ప్రచారం

## -:సర్పంచ్ అభ్యర్థి ఆంజనేయులను గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి పిలుపు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆంజనేయులకు భరోసా వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేసే నాయకుడిగా ఆంజనేయులు ప్రజలకు సేవ చేయగలరని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి గ్రామ ప్రజలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ప్రచారానికి ఉత్సాహం నింపారు.గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అభ్యర్థి ఆంజనేయులు సరైన నాయకుడు అని నాయకులు అభిప్రాయపడి, అతన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## మొట్ట నారాయణ

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారాయణ

**నర్వ డిసెంబరు 11 ప్రజా జ్యోతి**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా ఇందుకూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారాయణ అన్నారు, గురువారం నారాయణ పేట జిల్లా నర్వ మండలం ముందేపూడి గ్రామం పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి గా అధికార పార్టీ తరపున పోటీ తలపడుతున్న నారాయణ గ్రామంలోని ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు హామీలు ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు, ఇదేవిధంగా వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని ఆయవాడలో గుర్తులను చూపుతూ తనకు ఓటు వేయాలని ఆశించారు, ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అనిత ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తా

## -మాజీ డీసీసీబీ చెర్మన్ కుంభం శివ కుమార్ రెడ్డి

**డిసెంబర్ -11 ధన్వాడ (ప్రజా జ్యోతి)**

చర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనితకు మద్దతు తెలుపుతూ మాజీ డీసీసీబీ చైర్మన్ కుంబం శివకుమార్ రెడ్డి కీలక హామీలను ప్రకటించారు గ్రామ అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నామని ఆయన వెల్లడించారుగ్రామంలో ఉన్న ఇండోమెంట్ హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం ?25 లక్షల నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా గ్రామ పేదలకు 35 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారుగ్రామంలోని సాగు నీటి సమస్య తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు గ్రామ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని కాంగ్రెస్ అభ్యర్థి అనితను గెలిపించి అవకాశమివ్వాలని గ్రామ ప్రజలను కుంబం శివకుమార్ రెడ్డి కోరారు



# బీ.సీ బిడ్డను ఆదరించండి.

## ఇండిపెండెంట్ అభ్యర్థి నవీన్ చారి

**అడ్డాకుల. డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి )**



బీ.సీ, బహుజన బిడ్డను, సర్పంచ్ ఎన్నికలలో ఆదరించి గెలిపించాలని అడ్డాకుల ఇండిపెండెంట్ అభ్యర్థి నవీన్ చారి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం అడ్డాకులలోని వీధులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సామాజిక కార్య క్రమాలు నిర్వహించానని, యువకుడునైనా నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓటర్లకు సూచించారు. గ్రామంలో వీధిలైట్లు, సి.సి రోడ్లు, మంచినీటి కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అడ్డాకుల గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని, పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డనైన నన్ను గెలిపించి ఆదరించాలని, ఈనెల 17వ తేదీన జరుగనున్న సర్పంచ్ ఎన్నికలలో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రిటైర్డ్ టీచర్ రాజేంద్ర కుమార్

**నర్వ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా ఉండే కోడు గ్రామ నివాసి అయిన రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్, గ్రామ యువత కొందరు గ్రామస్తుల సురవతో సర్పంచ్ బరిలో నిలిచారు, ఈ సందర్భంగా గురువారం గ్రామంలోని వార్డులలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామానికి అభివృద్ధి సేవలు అందించాలనే ఉద్దేశంతోనే గ్రామస్తులు కొందరి కోరిక మేరకు తను గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో దిగానని తెలిపారు, ఈయనకు మద్దతుగా మాజీ ఎంపిటిసి నీ రాజ్ కుమార్, చంద్రకాంత్ తదితరులు గ్రామస్తులు తదితరులు ప్రచారంలో పాల్గొని సార్ కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు,



# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**- "యువత కోసం అధునాతన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్"**
**- 50 లక్షల రూపాయల మైనారిటీ ఫండ్‌తో నిర్మాణం**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నగరంలోని బోయపల్లి గేట్, మోతి మసీదు సమీపంలో అధునాతన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయించి, యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మోతి మజీద్ దగ్గర ఎమ్మెల్యే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి మైనారిటీ ఫండ్ 50 లక్షల రూపాయలను మంజూరు చేయించుకున్నామని ఆయన వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్య ఉన్న సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో, మహబూబ్ నగర్ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నెపుణ్యాలను అందించే దిశగా మరిన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే 10 సంవత్సరాల్లో కనీసం 20 వేల మందికి నైపుణ్య శిక్షణ అందించడం తమ లక్ష్యమని ఆయన తెలిపారు. బోయపల్లి గేట్, పరిసర ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ఈ సెంటర్ రూపొందించనున్నామని



అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి, త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, నాయకులు అజ్మత్ అలి, ఎండి ఇబ్రహీం, అతీఖ్ అహ్మద్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుణ్మక్ల గ్రామంలో ఇంటిటా ప్రచారం చేసిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అనంతమ్మ అయ్యప్పరెడ్డి





**డిసెంబర్-11 ధన్వాడ (ప్రజాజ్యోతి)**

నారాయణ పేట్ జిల్లా ధన్వాడ మండలం గుణ్మక్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చంద్రనోళ్ల అనంతమ్మ అయ్యప్ప రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామంలోని ప్రతి వాడా ప్రతి కుటుంబాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు అనంతమ్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు గ్రామంలో ఉన్న మౌలిక వసతుల సమస్యలు సీసీ రోడ్లు తాగునీరు వీధిదీపాలు పారిశుద్ధ్యం పైన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారుపేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటామని ప్రజల సమస్య లపై నిరంతరం చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరికీ చేరేలా కృషి చేస్తానని అనంతమ్మ అయ్యప్ప రెడ్డి స్పష్టం చేశారు గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు తనకు ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని అభ్యర్థించారు

# సమస్యాత్మక కేంద్రాల్లో స్వయంగా ఎస్పీ పర్యటన



ఎన్నికల భద్రతను కట్టుదిట్టం చేసిన మహబూబ్‌నగర్ పోలీసు



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు సమగ్ర భద్రతా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి 11 డిసెంబర్ 2025న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ విస్తృత తనిఖీలు నిర్వహించారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ నుంచి రాజాపూర్, తిరుమలాపూర్, లింగంపల్లి, గురుకుంట, నవాబ్‌పేట, కారుకొండ, మహమ్మదాబాద్, కొండారెడ్డిపల్లి, గండీడ్, వెన్నచేడ్ వంటి కీలక గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల భద్రతా ఏర్పాట్లు ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించారు.పోలీసు సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, చట్టవిరుద్ధ చర్యలను కఠినంగా అణచివేయాలని ఎస్పీ ఆదేశించారు. మద్యం పంపిణీ, డబ్బు పంచడం, గుంపులుగా తిరగడం వంటి వికృత చర్యలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. అతిదూర గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ పరిస్థితులను ఎస్పీ వీ హెచ్ ఎఫ్ సెట్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షించారు. అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడి వెంటనే సూచనలు అందించారు.

తదుపరి కౌంటింగ్ జరుగుతున్న జూపల్లి, నన్చర్ల, గాధిర్యాల గ్రామాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

జిల్లా మొత్తం పోలీసు బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా మరియు శాంతియుతంగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా అమలులో ఉన్నాయని ఎస్పీ జానకి తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణ

**గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్‌ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ స్వయంగా పర్యవేక్షించారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.గురువారం గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ స్వయంగా సందర్శించి,లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కౌంటింగ్‌లో పారదర్శకత,ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్నారు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను లెక్కించి,తరువాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్లను వేరుచేసి క్రమపద్ధతిలో ఓట్లను లెక్కించాలని ఆదేశించారు. అన్ని వార్డుల లెక్కింపులు పూర్తయ్యాక సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను డ్రమ్‌లో కలిపి అభ్యర్థుల వారీగా లెక్కించాలని స్పష్టంగా సూచించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ వ్యవస్థ, సిబ్బంది సమన్వయం సమర్థవంతంగా సాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఫలితాలు వెలువడిన తరువాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా,శాంతియుత వాతావరణంలో సాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,పిఓ రాజ శేఖర్,పంచాయితీ సెక్రటరీ రామ నరసింహులు,ఓపీఓ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవలు నిషేధం

**-జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**
**-ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు,బైక్ శోభాయాత్రలు,పూర్తిగా నిషేధం**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవు**

**గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్):**

ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఎన్నికల తొలి దశలో ఫలితాలు ప్రకటించినప్పటికీ,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు,భారీ సభలు,బైక్ ర్యాలీలు,శోభ యాత్రలు,డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం.ఎం సి సి అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించం.ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామనిప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత.శాంతి యుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు,నాయకులు,అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని ఇబ్రహింబాద్ గ్రామంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్యకు మద్దతుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇబ్రహింబాద్ గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్య ను మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించడం అత్యవసరం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమం చేర్చే విధంగా పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత బస్ ప్రయాణం, రైతులకు రుణమాఫీ, అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురావాలంటే అంజిలయ్య గెలుపునకు ప్రజలు ఒకటిగా నిలబడి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

మహిళల శక్తి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు గత ప్రభుత్వం రద్దు చేసిన వడ్డీలేని రుణాలను, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మళ్లీ ప్రారంభించిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే దిశగా పథకాలు అందిస్తున్నామని అన్నారు. అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. ఇబ్రహింబాద్ గ్రామాన్ని



ఇందిరమ్మ ఇండ్ల కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, కుల%-%మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇల్లు లేని ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. చివరగా గ్రామ ప్రజలందరూ ఏకమై అంజిలయ్య ను సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య, గంగిరెడ్డి, సంజీవరెడ్డి , కృష్ణారెడ్డి, పల్లెమోని యాదయ్య, మహమ్మద్ రియాజ్, చందు, తదితరులు పాల్గొన్నారు

# పుల్పోని పల్లిలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వరమ్మకు మద్దతుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రచారం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

పుల్పోని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వరమ్మ గెలుపు కోసం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల పెంపు, రహదారుల సదుపాయాల కోసం సమర్థవంతమైన గ్రామపంచాయతీ అవసరమని, అందుకు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాల కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను నిబద్ధతతో అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రభుత్వం ఆపలేదని పేర్కొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆరోగ్య రక్షణను కల్పిస్తున్న ప్రభుత్వం ప్రజలు గుర్తించాలన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాలు, ప్రజలు బలం కావాలని, పుల్పోని పల్లి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్వరమ్మతో పాటు వార్డు సభ్యులను



కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్, పురుషోత్తం, కటికె బాలరాజు, నర్సింహులు, తిరుపతయ్య, కృష్ణయ్య, కేశవులు, మోహన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం అనితను ఆశీర్వదించండి

## : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని సల్లోనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అతినమోని అనితకు మద్దతుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సల్లోనిపల్లి గ్రామం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అతినమోని అనితను ఆశీర్వదించి, గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో తెచ్చామని, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, రైతు భరోసా ఇస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలు అమలు చేస్తుందని ఆయన చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచామని ఆయన గుర్తు చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలబడాల్సిన సమయం వచ్చిందని అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య, చెన్నయ్య, టి.ఎల్లయ్య, ఎ.కృష్ణయ్య, జి.శ్రీను, డి.రాజు, కేశవులు, పి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధురాలిని ఎత్తుకుని బూత్‌కి తీసుకెళ్లిన కానిస్టేబుల్ శ్రీను"

**మానవత్వం పరిమళించే పోలీస్ సేవ**

**వృద్ధురాలికి తోడుగా ఓటు హక్కు వినియోగం**

**కానిస్టేబుల్ శ్రీను సేవాభావం ప్రశంసనీయం**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ధర్పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సేవాభావాన్ని చాటిన హృదయాన్ని హత్తుకునే ఘటన చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్ అందుబాటులో లేక, నడవలేని స్థితిలో ఓటు వేయడానికి వచ్చిన ఓ వృద్ధురాలిని గమనించిన మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కానిస్టేబుల్ శ్రీను వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు.వృద్ధురాలిని సొంతంగా చేతులతో ఎత్తుకొని పోలింగ్ బూత్ వద్దకు తీసుకెళ్లి ఆమెకు ఓటు హక్కు వినియోగించేలా చేసిన శ్రీను, ఎన్నికల విధుల్లో కర్తవ్యనిబద్ధతతో పాటు మానవీయత ఎంత ముఖ్యమో మరోసారి గుర్తుచేశారు.జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఈ సందర్భంగా కానిస్టేబుల్ శ్రీను సేవాభావాన్ని అభినందిస్తూ, "ప్రజలకు సేవ చేయడం పోలీస్ వ్యవస్థ యొక్క అసలు ధ్యేయం. శ్రీను ప్రవర్తన ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమైనది" అని పేర్కొన్నారు. కర్తవ్యానికి మానవత్వం జోడిస్తే సమాజంలో సానుకూల మార్పు ఎలా వచ్చుంటుందో ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# అంగరంగ వైభవంగా 9వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**దామరగిద్ద డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని చాకల్ వానిపల్లి గ్రామంలో జరిగిన 9వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నారాయణపేట జిల్లా కేంద్రం నుండి వచ్చిన అప్పి గురుస్వామి కాకర్ల భీమయ్య గురుస్వామి బాబు గురుస్వాములు మరియు గ్రామ ప్రజల సహకారంతో ఈ మహోత్సవం విశేషంగా సాగింది.

అంతకుముందు గురుస్వాములు గణపతి సుబ్రహ్మణ్య మాలికపురాత్తమ్మ పదు నెట్టాంబడి అయ్యప్ప స్వామి వారికి పవిత్ర జలాలతో పంచామృతాలతో అభిషేకాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని అన్నదాత ఏనుముల పెద్ద వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు సహా గ్రామస్తులు స్వామివారి సేవార్థం వస్తువులు ధనము ధాన్యం రూపంలో భారీ విరాళాలు అందజేశారు. అనంతరం పడి వెలిగించి మంగళహారతులు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి బాబు గురుస్వామి వెంకటేష్ గురుస్వామి సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ఫలితాల అనంతరం ర్యాలీలకు నో

## జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా శాంతి%-%భద్రతలు కాపాడేందుకు కఠిన సూచనలు జారీ చేశారు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి. విజయాలు సాధించిన అభ్యర్థులు, వారి అనుచరులు ఎలాంటి ర్యాలీలు, బైక్ ర్యాలీలు, బాణసంచలు, డీజేలు నిర్వహించడం, పెద్ద ఎత్తున గుమిగూడడం వంటి కార్యక్రమాలు పూర్తిగా నిషేధించబడ్డాయని ఎస్పీ స్పష్టం చేశారు.
ఎన్నికల నియమావళి ప్రకారం ఈ కార్యక్రమాలు చట్టవిరుద్ధమని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ సూచించారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియ సాఫీగా, ప్రశాంతంగా ముగిసేలా జిల్లా పోలీసు పర్యవేక్షణను మరింత బలపరచినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారం జిల్లాలో శాంతి%-%భద్రతల కొనసాగింపుకు కీలకమని ఆమె విజ్ఞప్తి చేశారు

# గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలపై ఎం ఎం సి నోడల్ ఆఫీసర్ మధుసూదన్ నాయక్ విస్తృత పర్యటన

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఐదు మండలాల్లో పోలింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఎం ఎం సి నోడల్ ఆఫీసర్ మధుసూదన్ నాయక్ విస్తృతంగా పరిశీలించారు.మహ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామం, వెనికితండా, అలాగే మహ్మదాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, ఓటర్ల రద్దీ, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. తదుపరి గండీడ్ మండలం వెన్నెచెడు గ్రామం, గన్నేరు మండల కేంద్రంలో జరుగుతున్న పోలింగ్‌ను సమీక్షించారు. నవాబ్‌పేట మండలంలోని కాకర్లపాడు పోలింగ్ కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. పర్యటనలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొని ఎన్నికల నిర్వహణపై వివరణ ఇచ్చారు. ప్రతి కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారులను మధుసూదన్ నాయక్ సూచనలు అందించారు.




తరువాత రిసెప్షన్ సెంటర్‌ను కూడా ఆయన పరిశీలిస్తూ, సిబ్బంది నిర్వాహక చర్యలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నియమావళి ప్రకారం సాగేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# గ్రామపంచాయతీ కౌంటింగ్ పారదర్శకతకు ప్రాధాన్యం





## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కఠిన సూచనలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, తప్పులేదని నిర్ధారించేందుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం విస్తృత పర్యటన నిర్వహించారు.మహమ్మదాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండీడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.కౌంటింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అత్యంత జాగ్రత్తగా పని చేయాలని అక్కడి ఎన్నికల అధికారులకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ అనంతరం అసలైన బాధ్యత కౌంటింగ్ దశలోనే ప్రారంభమవుతుందని, ఈ దశలో జరిగే ప్రతి చర్య ఎన్నికల పారదర్శకతను ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు. ఒక్క చిన్న తప్పిదం కూడా తుది ఫలితంపై ప్రభావం చూపే అవకాశమున్నందున ప్రతి టేబుల్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా, శ్రద్ధగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ఫారంలు, నమోదు పత్రాలు పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించాలని సూచించారు. తుది ఫలితాలు పూర్తయిన తర్వాత మాత్రమే ఫామ్%-%29ను గెలిచిన అభ్యర్థికి సర్పంచ్‌గా అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు.
జిల్లా వ్యాప్తంగా కౌంటింగ్ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయాలు

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 11:గద్వాల నియోజకవర్గంలో గురువారం రోజున మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వర్గం సర్పంచుల అభ్యర్థులు గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత వర్గం సర్పంచుల అభ్యర్థులు తగ్గ పోరుగా డి అంటే డి గెలుపు పొందడం జరిగింది.గట్టు మండలంలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు పోటీపడి కొన్నిచోట్ల గెలవడం జరిగింది.

## 23వ వార్డులో తాగునీటి సమస్యకు ముగింపు


### పాత పాలమూరులో కొత్త బోరు ఏర్పాటు



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 23వ వార్డు పాత పాలమూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ప్రజల సౌకర్యార్థం నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది.తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంత ప్రజలకు ఈ బోరు ఎంతో ఉపయోపడుతుందని స్థానికులు భావిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.
పాత పాలమూరులో తాగునీటి అందుబాటు మెరుగుపడేందుకు ఈ చర్య దోహదం చేయనుంది.

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన లంకాల గ్రామస్తులు




**నర్వ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు
చేరారులిమక్తల్ నియోజకవర్గం: నర్వ మండలంలోని లంకల గ్రామంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మరియు ఉమారాయిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం లంకాల గ్రామ మాజీ టిఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీ చంద్రకళ మరియు నర్వ మండల నాయకుడు విజయ్ వారి వెంట 30 మంది, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర, మంత్రివర్యులు గౌరవనీయులు డాక్టర్,వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మంత్రి వాకిటి శ్రీహరి చేతులు మీదుగ నాలుగు లక్షల ఎల్ఓసి అందజేత

**నర్వ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

నర్వ మండలం లంకల గ్రామంలో బర్ల లక్ష్మి భర్త కురుమన్న గారికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహర అన్నగారి చేతుల మీదుగా 4,00,000 రూ “ ఎల్ ఓ సి ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ మరియు మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పెద్దమారూర్ గ్రామ ఇంటింటా ప్రచారం..

**చిన్నంబావి డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి కేతపాగ జయమ్మ లక్ష్మయ్య గెలుపు కోసం సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కేతపాగ జయమ్మ తోపాటు కాంగ్రెస్ బలపరిచిన వార్డ్ సభ్యులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పి రాజ్ కుమార్ హనుమంతురావు మాజీ సర్పంచ్ హుస్సేనయ్య మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ కే గోపాల్ కె వెంకటేశ్వర్లు కే ఎల్లయ్య కుప్పేందర్ నాయుడు పురేందర్ నాయుడు సురేష్ నాయుడు నరేష్ యాదవ్ ఎండి శాషాలు బాషా కే శివ మహబూబ్ బాషా



జహంగీర్ భాష ముగి కురుమయ్య మూగి మద్దిలేటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తోగాపూర్‌లో బోయిని శ్రీనివాస్ ఘన విజయం

**-బిఆర్ఎస్ అభ్యర్థికి ప్రజాభిమానం**


**- 200 ఓట్ల ఆధిక్యంతో సర్పంచ్ పీఠం కైవసం**

**గ్రామ రాజకీయాల్లో కీలక మార్పులు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

కోస్గి మండలం తోగాపూర్ గ్రామంలో జరిగిన హోరాహోరి పోరులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బోయిని శ్రీనివాస్ 200 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తలారి సాయిలును ఓడించి తన రాజకీయ శక్తిని మరోసారి నిరూపించారు.

గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానని ఇచ్చిన హామీలతో ప్రజలను ఆకట్టుకున్న శ్రీనివాస్, బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిగా వరుసగా రెండోసారి విజయం సాధించడం గ్రామస్తులు అభినందనీయంగా పేర్కొన్నారు. గత సారి కాంగ్రెస్ తరఫున బీసీ అభ్యర్థి గెలిచిన తోగాపూర్‌లో ఈసారి కూడా బీసీ అభ్యర్థే గెలవడం గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక చర్చనీయాంశమైంది.



ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలవడం కొంతవరకు ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతంలో కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా ఉన్న బీసీ ఉపసర్పంచ్ వర్గం ఈసారి బిఆర్ఎస్‌కు బలమైన మద్దతు తెలపడం విజయంలో కీలక పాత్ర పోషించిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

బిఆర్ఎస్ ప్రభావం గల తోగాపూర్‌లో సమీకరణాలు మారడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సాయిలు గెలిచినప్పటికీ, ఈసారి బోయిని శ్రీనివాస్ విజయం సాధించడం గ్రామ అభివృద్ధికి శుభప్రదంగా భావిస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.

# నరకం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన

ప్రజలు బలపరిచిన బోడబండ తండా సర్పంచ్ అభ్యర్థి శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ప్రభుత్వం ,6 గ్యారంటీలు 420 హామీలతో ప్రజలకు హామీలు ఇచ్చి హామీలు అమలు చేయలేక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలను మోసం చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే కాబట్టి గ్రామ ప్రజలారా ఒక్కసారి మోసపోయి ఓటేసినందుకే? ఇంత నరకాయాతన చూపిస్తున్న ప్రభుత్వానికి మీకు మల్ల బుద్ధి చెప్పాల్సిన అవసరం అవకాశం గ్రామ ప్రజలకు ఇప్పుడు అవకాశం వచ్చింది. బోడబండ తాండ ప్రజల ఆశీర్వాదంతో మరియు ఈరోజు ప్రచారంలో భాగంగా ఎర్రగట్టు బొల్లారం మరియు అంజలి గిరి గ్రామాల ప్రజలను కలవడం నాకు గతంలో ఎంపిటిసి అవకాశం కల్పించారు మళ్లీ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి నన్ను మీరు ఆశీర్వదించి బోడబండ తాండ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపిస్తారని మీ ఆశీస్సులు అండదండలు నాపై ఉండాలని ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులుగా ఉంటాను.




## ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.

### రెండవ రోజు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ అధ్యక్షులు, కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో వీపనగండ్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ అన్నారు. గురువారం వీపనగండ్ల గ్రామంలో వివిధ వార్డులలో 2వ రోజు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఏ వార్డుకు వెళ్లిన రోడ్లు, వీధిలైట్లు, మురుగు నీరుతో, ప్రజలు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంతమంది సర్పంచ్ లను గెలిపించుకున్న మా గోడు వినిపించుకునే నాధుడేలేడని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ... సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పంచాయతీరాజ్ చట్టం నుండి, గ్రామ పంచాయతీకి అధిక నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని, రాష్ట్ర ఉన్నత అధికారుల సహకారంతో వీపనగండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.



# ఒకే గూటి రెండు గెలుపు గుర్రాలు ప్రజా తీర్పు ఎవరిదో







**కొల్లాపూర్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నరసింహారావు పల్లి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా రెండు గెలుపు గుర్రాలు పోటీగా బరిలో ఉన్నాయి. నరసింహారావుపల్లి నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా నిలబడిన ఇద్దరు వ్యక్తుల మధ్యల రాజకీయాలు వేడెక్కాయి. ఓకే గూటికి చెందిన మొదటి వ్యక్తి సర్పంచ్ తూముకుంట ఈశ్వరయ్య ఉంగరం గుర్తుతో గ్రామంలో ప్రచారం జోలముకున్నది రెండో వ్యక్తి అయిన సర్పంచ్ అభ్యర్థి పుల్లసి కృష్ణయ్య సర్పంచ్ ఫుట్బాల్ గుర్తుతో ఒకటి గ్రామంలో ప్రచారం జోరు అందుకున్నది గ్రామ ప్రజలు ఇద్దరి మధ్యలో ఉక్కిరిబిక్కిరిగా ఓటు ఎవరికి వేయాలని ఆలోచనలో ఉన్నారు. ఇద్దరూ గ్రామానికి కీలకమైన వ్యక్తులు గెలుపు ఎవరిదో వేచి చూడాలి ప్రజలు తీర్పు ఎవరు వైపు చూపిస్తారో వేచి చూడాలి.

## ఘనంగా సంతాన వేణుగోపాల స్వామి రథోత్సవం

**గద్వాల డిసెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఘనంగా రథోత్సవం కార్యక్రమంలో ముందుగా విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం హోమ కార్యక్రమం జరిగింది. హోమ కార్యక్రమంలో రాజవంశీయులు శ్రీ వెంకటాద్రి రెడ్డి మరియు వారి ధర్మపత్ని శ్రీమతి ఉషారాణి భక్తాదులు పాల్గొన్నారు. స్వామి వారి యొక్క రథోత్సవం కృష్ణవేణి విగ్రహం వరకు అక్కడ నుండి మళ్ళీ దేవస్థానానికి తిరిగి వస్తుందని శ్రీ వెంకటాద్రి రెడ్డి తెలియజేశారు.



# "ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి కేతపాగ జయమ్మ





**చిన్నంబావి డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి )**

చిన్నంబావి మండల పరిధిలో పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య ప్రచారంలో.. దూసుకుపోతూ తనదైన శైలితో ఓటర్లను ఆకర్షిచుకుంటున్నారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మండలంలోని పెద్దమారూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాను. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా చూస్తాను. అలాగే ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. అందుకు గ్రామ ప్రజలు నాకు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు రాజ్ కుమార్ కే గోపాల్ మాజీ సర్పంచ్ ఉషనయ్య మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ కె వెంకటేశ్వర్లు కె ఎల్లయ్య ముగి నరేష్ కురుమయ్య మద్దిలేటి డి సురేష్ పురేందర్ నాయుడు సురేష్ నాయుడు కే రామకృష్ణ తిక్కన్న బీముడు సాయి జగ్గారి జనార్దన్ రెడ్డి బి శ్రీనివాసులు కే శివ కే శివయ్య కే కురుమయ్య భాను శాలి భాష మహబూబ్ బాషా జహంగీర్ భాష తదితరులు ఉన్నారు

# పెద్దదర్పల్లిలో కాంగ్రెస్‌కు భారీ మద్దతు

- అనంతమ్మకు ఓటు వేయాలని పిలుపు
- ఉంగరపు గుర్తు గెలవాలని నాయకుల పిలుపు
- గ్రామ అభివృద్ధి కోసం ఏకమవ్వాలి



**మహబూబ్ నగర్ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని పెద్దదర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనంతమ్మ ఉంగరపు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా పాలనకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతున్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒకే తాటిపైకి రావాలని వారు కోరారు.
అభ్యర్థి అనంతమ్మను గెలిపించడం ద్వారా పెద్దదర్పల్లి మరింత పురోగతి సాధిస్తుందని, మౌలిక వసతుల అభివృద్ధి మరియు గ్రామానికి కావలసిన సేవలను ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చే అవకాశం ఉన్నదని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మారెపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గెలుపు రేసులో పానుగంటి శ్రీదేవి నరసింహ

## ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థి పానుగంటి శ్రీదేవి
## గువ్వలోనిపల్లి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లోగురువారం అభివృద్ధి పరిచి చూపిస్తామని సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ పేర్కొన్నారు. గురువారం గువ్వలోనిపల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకి వెళ్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తద్వారా నన్ను ఆశీర్వదించి సర్పంచుగా ఎన్నుకోవాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. గువ్వలోని పల్లి గ్రామ సర్పంచ్ గా గెలవడం ఖాయావని గ్రామ ప్రజలు భీమా వ్యక్తం చేశారు. కాగా నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మా భర్త పానుగంటి నరసింహ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందడం జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. తద్వారా గ్రామ ప్రజలు ఈసారి మమ్మల్ని సర్పంచ్గా ఆశల దిస్తే గ్రామంలో మౌలిక వసతులతో పాటు విద్య వైద్యం యువతకు ఉపాధి కల్పన కల్పిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా గ్రామం పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు పుష్కర ఘాటు కొరకు ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. గ్రామంలో గోశాల ఏర్పాటు చేసి, ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు వచ్చే విధంగా పరిపాలన అందిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గతంలో మేము సేవా కార్యక్రమంలో భాగంగా దిండి గ్రామంలో సాయిబాబా టెంపుల్ నిర్మాణం చేయడం జరిగిందని అదే



స్ఫూర్తితో గ్రామంలో నూతనంగా అంజనేయ స్వామి ఆలయం ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రతి గడపకు పేదలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ స్పష్టం చేశారు. కాగా గ్రామంలో 860 ఓట్లు ఉన్నాయని వార్డ్ మెంబర్లు 8 మంది ఉండగా అందులో ఏడు మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం ఎన్నిక అయ్యారని మిగతా ఒక వాడు కు సర్పంచ్ స్థానానికి పోటీ జరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలు గ్రహించి తమను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామములో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు అందజేస్తామన్నారు. ఆమె వెంట గ్రామ ప్రజలు యువకులు, వృద్ధులు , తదితరులు ఉన్నారు

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి.కుమ్మరి నర్సమ్మ

**కృష్ణ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి).**

కృష్ణ మండలం మురహరి దొడ్డి గ్రామం లో సర్పంచ్ ఎన్నికల పోటీ రోజురోజుకు పెరుగుతుంది. గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మారి నరసమ్మ ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తామని, నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు. అభివృద్ధిలో ఉంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం తీసుకోవడమే తమ లక్ష్యం అని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సిసి రోడ్డు, తాగు నీటి సమస్య, నిరంతర విద్యుత్ సరఫరా యువతకు అంశాలను ప్రధానంగా తీసుకుంటామని తెలిపారు ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్తులు చాలామంది అయినా ప్రచారానికి పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఈసారి అభివృద్ధి చేయగలిగేది కుమారి నర్సమ్మ మాత్రమే అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు ప్రచార సమయంలో మహిళలు యువత వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. తమ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# మహిళల సాధికారత ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు

## మల్లేశ్వరం గ్రామ ప్రజలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదగం శిరీష భర్త మదగం నరసింహ

**కొల్లాపూర్ డిసెంబర్ 11 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామ ప్రజలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థి మదగం శిరీష ను గెలిపించాలని పెద్దమ్మ గుడి సెంటర్ దగ్గర ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. మల్లేశ్వరం గ్రామాన్ని టూరిజంగా ప్రకటించి 48 కోట్లతో ఐలాండ్ పెద్ద గుట్ట పైన ప్యాకేజీలకు శంకుస్థాపనలు మీ ఊరు అభివృద్ధికి మదగం నరసింహ పలుసార్లు మీ గ్రామం గురించి వివరించేవారు మీ గ్రామాన్ని రాష్ట్రంలో నలుమూలలో మారు మ్రోగే విధంగా అభివృద్ధి వైపు ముందుకు సాగుతుందని అదేవిధంగా మీ గ్రామ చివరిలో ఐకాన్ బ్రిడ్జి పోతున్నందున ప్రతి కుటుంబానికి లబ్ధి పొందే విధంగా ఉపాధి యువతకు ఫ్యాక్టరీల ద్వారా ఉపాధి ఉద్యోగాలు ఎన్నో అవకాశాలు గ్రామంలో ఉన్న యువతకు ఉన్నాయి కాబట్టి మీరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి వైపు చూడండి అభివృద్ధి కావాలి అంటే మదగం శిరీషను గెలిపించాలని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వములో రెండు సంవత్సరాల పరిపాలనలో
ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఉచిత ఆర్టీసీ ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రూ.500కు గ్యాస్ సిలిండరు ఇందిరమ్మ ఇళ్లు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే గ్రామాలలో లబ్ధిదారులకు అందజేశారు ఇంకా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వ సపోర్టు ఉన్నది అని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన సర్పంచ్ అభ్యర్థి మదగం శిరీష మీరు ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి.కోటీ మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం గా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాట్లాడారు మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పైన ఆలోచించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు పెట్రోల్ బంకుల యాజమాన్యం సోలార్ ప్లాంట్లు ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది తెలంగాణ రాష్ట్రాన్ని అధిక అప్పులు కార్పొరేట్ పాఠశాలలు ఆసుపత్రుల ఖర్చులు పెండ్లిళ్లలో ఆడంబరాలు ప్రజలను ఆర్థికంగా బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో జరిగాయి అని వారి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి 22 వేల కోట్లు గ్రామాలలో లబ్ధిదారులకు అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించింది ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని మాట్లాడారు.మహిళలకు చీరలు మహిళా సంఘాలకు.ఎస్.హెచ్.జి. రుణాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కాంగ్రెస్ ప్రభుత్వం లో గ్రామాలలో లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి పొందారని మాట్లాడారు. మల్లేశ్వరం గ్రామము నుండి యంగంపల్లి తాండకు వెళ్లి అక్కడ ప్రచారంలో పాల్గొన్న మంత్రి జూపల్లి యంగంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గోపీనాయక్ ను గెలిపించుకోండి గ్రామాన్ని అభివృద్ధి మీ చేతులలో ఇప్పుడు ఉన్నది మీ గ్రామాన్ని గ్రామపంచాయతీగా తీసుకు రావడానికి పలుసార్లు నా దగ్గర గోపీనాయకు మొరపెట్టుకున్నారు అనుకునే విధంగా మీ తాండాను గ్రామపంచాయతీగా సాధించుకున్నారు అందువలన మళ్లీ గోపి నాయక్ ను మీరు ఆశీర్వదించండి మీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి.

